Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, అక్టోబరు 20, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

పాఠకులకు,
శ్రేయోభిలాషులకు,
మిత్రులకు
దీపావళి శుభాకాంక్షలు

దీపావళి సందర్భంగా
మా కార్యాలయానికి
సోమవారం సెలవు.
కావున మంగళవారం
సంచిక వెలువబడదు.
పునర్దర్శనం బుధవారం

# రైతును రాజును చేద్దాం

**అన్నదాతకు అన్యాయం చేస్తే మీ కుటుంబానికి చేసినట్టే..**


లైసెన్స్‌డ్ సర్వేయర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సర్వేయర్ల భుజస్కంధాలపై ప్రభుత్వ బాధ్యతలు.. ప్రజలకు భూమి కన్నతల్లిలాంటిది..

మీరు తప్పులు చేస్తే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారు

భూమిపై ఆధిపత్యానికి ప్రయత్నించిన వారిని ఇంటికి పంపారు

కొత్తగా ఎంపికైన సర్వేయర్లకు లైసెన్స్ పత్రాల అందజేత



హైదరాబాద్: రైతుకు అన్యాయం చేస్తే సొంత కుటుంబానికి అన్యాయం చేసినట్టేనని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిజాయితీ, చిత్తశుద్ధితో పనిచేసి భూమి సమస్యలను పరిష్కరించాలని, రైతాంగానికి అండగా నిలబడాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా నియమితులైన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆదివారం శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'రాజ్యాల మధ్య యుద్ధాలు జరిగినా, జల్ జంగిల్ జమీన్ నినాదంతో కొమురం భీమ్ పోరాడినా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో ఎర్ర జెండా ఎగిరినా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసమే జరిగాయి. కన్నతల్లిపై ఎంత మమకారం ఉంటుందో, తెలంగాణలో భూమిపై కూడా అదే అనుబంధాన్ని చూపిస్తారు. భూమిపై ఆధిపత్యం చెలాయించాలని చూసినప్పుడు దళితులు, గిరిజనులు, ఆదివాసీలైనా, నిరుపేద నిరక్షరాస్యులైనా నిటారుగా నిలబడి కొట్లాడిన చరిత్ర తెలంగాణ గడ్డకు ఉంది. విసునూరు దొరలు చెరబట్టాలనుకున్న ఎకరం భూమి కోసం వీరనారిగా మారిన చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారు. భూ యజమానుల హక్కులు, ఆ భూముల సరిహద్దులను నిర్ణయించే అధికారం సర్వేయర్ల చేతుల్లో ప్రభుత్వం పెట్టబోతోంది. ఈ క్రమంలో తప్పులకు తావిస్తే ప్రజలు సర్వేయర్లతోపాటు ప్రభుత్వంపై కూడా తిరగబడే అవకాశం ఉంది'అని తెలిపారు.

**బంగాళాఖాతంలో విసిరేశారు**

గత ప్రభుత్వ హయాంలో ధరణి అనే చట్టం కొద్ది మంది దొరలకు చుట్టంగా మారిందని సీఎం రేవంత్ ఆరోపించారు. 'ఈ ధరణి దరిద్రంతోనే ఒక ఎమ్మార్వోను పెట్రోల్ పోసి తగలబెట్టే పరిస్థితులు వచ్చాయి. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో జంట హత్యలకు కారణమైంది కూడా ఈ చట్టమే. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూమి మీద ఆధిపత్యం చెలాయించాలనుకున్న దొరలకు ప్రజలు గత ఎన్నికల్లో గుణపాఠం చెప్పి బంగాళాఖాతంలో విసిరేశారు. ఆ భూ దోపిడీ నుంచి విముక్తి కోసమే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు. మేం అధికారంలోకి వచ్చాక భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకొచ్చాం. ఇప్పుడు 1.60 కోట్ల ఎకరాల వ్యవసాయ యోగ్య భూమి తెలంగాణ రైతాంగం దగ్గర ఉంది. భూ సమస్యలను పరిష్కరించేందుకు, రైతుకు అండగా ఉండేందుకే లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను తీసుకొచ్చాం'అని సీఎం తెలిపారు. త్వరలోనే గ్రూప్%-%3, 4 ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 11 వేల మందికి నియామక పత్రాలు అందించబోతున్నామని వెల్లడించారు.

**మా సైన్యం మీరే..**

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన, ఆదర్శ రాష్ట్రంగా దేశంలో మొదటి స్థానంలో నిలబట్టేందుకు తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి ఎలా ఉండాలో అందరూ సలహాలు, సూచనలు ఇవ్వాలని

(మిగతా 2వ పేజీలో)



# కమీషన్ల కోసం మంత్రుల కొట్లాట

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ పనితీరుకు పరీక్ష

సొంత భూముల కోసమే ఫ్యూచర్ సిటీపై సీఎం ఖర్చు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: కాంట్రాక్టులు, బిల్లులు మొదలుకొని అన్ని పనుల్లో కమీషన్ల కోసమే మంత్రులు కొట్లాడు కుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై ఎన్ని ఆరోపణలు వచ్చినా సమాధానం చెప్పాల్సిన మంత్రులు, ముఖ్యమంత్రి దాట వేత ధోరణి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. ఎయిర్ పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్ వే రద్దు చేసి హైదరాబాద్ అభివృద్ధిపై రేవంత్ సర్కారు నీళ్లు చల్లిందన్నారు. ఫ్యూచర్ సిటీలో ఉన్న తన సొంత భూముల కోసం సీఎం రేవంత్ ప్రజల సొమ్మును అడ్డగోలుగా ఖర్చు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, జూబ్లీహిల్స్ నేత అంజిబాబుతోపాటు వివిధ పార్టీల నాయకులు ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

**కసరత్తు చేయకుండానే బీసీ రిజర్వేషన్లు**

'ఎలాంటి కసరత్తు చేయకుండానే రిజర్వేషన్ల పెంపు పేరిట కాంగ్రెస్ బీసీలను మోసం చేసింది. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే గల్లీలో దొంగ పోరాటాలు చేయకుండా ఢిల్లీలో

(మిగతా 2వ పేజీలో)



## పండగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులనే కొనండి

::: ప్రజలకు ప్రధాని మోదీ సూచన



## నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్ధశ

::: కిషన్‌రెడ్డి

హైదరాబాద్ : తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్ధశ పడుతుందని ఆయన

(మిగతా 2వ పేజీలో)

రాష్ట్రంలోని 2,620 వైన్‌షాపులకు

## 89,344 దరఖాస్తులు

అత్యధికంగా శంషాబాద్ ఎక్సైజ్ జిల్లాలో 8,110..

అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో వచ్చింది 622

ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డిలు మినహాయిస్తే నల్లగొండలో అత్యధిక దరఖాస్తులు

దరఖాస్తు ఫీజు రూపంలో ఖజానాకు రూ.2,680 కోట్ల ఆదాయం

మరో మూడు రోజులు గడువు పొడిగించిన ఎక్సైజ్ శాఖ



హైదరాబాద్: ఈసారి ఒక్కో వైన్‌షాపు కోసం సగటున 34 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2025-27 సంవత్సరాలకు గాను రాష్ట్రంలోని

(మిగతా 2వ పేజీలో)



జనవరి 21 నుంచి

## జేఈఈ మెయిన్

ఏప్రిల్ 1 నుంచి రెండోదశ..

తాత్కాలిక షెడ్యూల్ ప్రకటన త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న ఎన్‌టీఏ



## సర్వేయర్లపై గురుతర బాధ్యత

భూ సమస్యలకు శాశ్వత పరిష్కార బాధ్యత మీదే

త్వరలో గ్రూప్3, గ్రూప్4 నియామకాలు పూర్తి

సిఎం లైసెన్స్‌డ్ సర్వేయర్లకు దీపావళి కానుక: మంత్రి పొంగులేటి

## పాక్, అఫ్ఘాన్ కాల్పుల విరమణ

::: దోహాలో ఇరుపక్షాల మధ్య చర్చలు సఫలం



## దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు: బండి సంజయ్




హైదరాబాద్: మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోవాలని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ సూచించారు. మావోయిస్టులకు మద్ధతిస్తున్నతెలంగాణ నేతలకు బండి సంజయ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన 'ఎక్స్' లో పోస్టు చేశారు. మావోస్టులతో సంబంధాలు తెంచుకోకపోతే గుట్టు బయటపెడతామని, మావోయిస్టుల కట్టడితోనే

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

సోమవారం, అక్టోబరు 20, 2025




# బీఆర్ఎస్ తరపున నామినేషన్ వేసిన విష్ణు

**నామినేషన్ దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ నేత పి.విష్ణువర్ధన్‌రెడ్డి**

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు బీఆర్ఎస్ తరపున ఆ పార్టీ నేత, పీజేఆర్ తనయుడు పి.విష్ణువర్ధన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనే స్వయంగా రిటర్నింగ్ అధికారికి రెండుసెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ విష్ణుతో నామినేషన్ వేయించింది. ఇప్పటికే బీఆర్ఎస్ తరపున మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, సునీత నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదం తెలిపిన తర్వాత విష్ణువర్ధన్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరించుకుంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 21న కూడా మాగంటి సునీత మరోసారి భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ దాఖలు చేస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నామినేషన్ల స్క్రూటినీలో ఏదైనా తేడా వస్తే విష్ణు బరిలో ఉంటారని తెలుస్తోంది.

# జనవరి 21 నుంచి జేఈఈ మెయిన్

హైదరాబాద్: జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశపరీక్ష (జేఈఈ మెయిన్-2026)ను వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. ప్రవేశపరీక్ష తొలిదశకు ఈ నెలలోనే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపింది. అలాగే ఏప్రిల్ ఒకటి నుంచి 10 వరకు రెండో దశను నిర్వహిస్తామని పేర్కొంది. రెండో దశ కోసం జనవరి చివరి వారంలో దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించింది. ఈ మేరకు తాత్కాలిక షెడ్యూల్ ప్రకటించింది. ఈలోగా విద్యార్థులంతా వారి ఆధార్ కార్డుల్లో తప్పులు సరిచేసుకోవాలని సూచించింది. అయితే నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వీకరణ తేదీలను ఎన్‌టీఏ ఇంకా ఖరారు చేయలేదు. త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు అధికార వర్గాల సమాచారం. కాగా, దేశవ్యాప్తంగా విద్యార్థుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌టీఏ.. ఈసారి జేఈఈ మెయిన్ పరీక్ష కేంద్రాలను పెంచాలని నిర్ణయించింది.

# కమీషన్ల కోసం మంత్రుల కొట్లాట

తమ అధిష్టానాలపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేలా చూడాలి. ఢిల్లీలో జరిగే ప్రయత్నాలకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పనితీరుకు పరీక్ష. ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేసిన కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్‌లో ఓటర్లు బుద్ధి చెప్పాలి'అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రజలు బాధ పడుతున్నారు.. సబిత: ప్రతీ సందర్భంలో ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారని, దేవుడి పాలన కోల్పోయామని జూబ్లీహిల్స్ ప్రజలు బాధ పడుతున్నారని మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగిరితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో మైనారిటీ ఓటర్లు బీఆర్ఎస్‌కు మద్దతు పలుకుతున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎయిర్ పోర్టు మెట్రో పనులు ప్రారంభించడంతోపాటు 111 జీవో నుంచి విముక్తి కలిగిస్తామని బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రకటించారు.

**పారా అథ్లెట్ అర్చనకు కేటీఆర్ అండ**

రాజన్న సిరిసిల్ల జిల్లా చంద్రంపేటకు చెందిన పారా అథ్లెట్ మిట్టపల్లి అర్చనకు కేటీఆర్ అండగా నిలిచారు. కుట్టుపని ద్వారా జీవనోపాధిపొందుతున్న అర్చనకు పారా త్రోబాల్ క్రీడలో ఈ ఏడాది డిసెంబర్ 8 నుంచి 10 వరకు శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ సౌత్ ఏషియన్ చాంపియన్ షిప్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించింది. అర్చన ఆదివారం కేటీఆర్‌ను కలవగా, అవసరమైన క్రీడా పరికరాలు, శిక్షణ సామగ్రిని అందజేశారు.

# పండగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులనే కొనండి

**::: ప్రజలకు ప్రధాని మోదీ సూచన**

న్యూఢిల్లీ: పర్వదినాల సందర్భంగా స్వదేశీ వస్తువులను కొనుగోలుచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు సూచించారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో ఆదివారం ఒక పోస్ట్ పెట్టారు. " 140 కోట్ల మంది భారతీయుల కృషి, సృజనాత్మక వస్తువులైన స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఈ పండగ సీజన్‌ను ఆనందాలతో గడపండి. భారతీయ ఉత్పత్తులను కొనండి. మేం కొన్నది స్వదేశీ ఉత్పత్తి అని గర్వంతో చెప్పండి. పండగ సీజన్‌లో ఏఏ స్వదేశీ ఉత్పత్తులను కొన్నారో వాటి వివరాలను మీమీ సొంత సామాజికమాధ్యమ ఖాతాల్లో పోస్ట్‌చేసి అందరితో షేర్‌చేసుకోండి. స్వదేశీ ఉత్పత్తులను, వాటి కొనుగోళ్లను ప్రోత్సహించండి. కొన్నవి అన్నీ సోషల్ మీడియాలో పెట్టండి. ఇలా మీరు ఇంకొకరిలో స్ఫూర్తిని రగిలించగలరు" అని మోదీ హితవు పలికారు.

# దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు: బండి సంజయ్

కేంద్ర ఏజెన్సీలు ఆగిపోవు అని అన్నారు. అవినీతి, నేరగాళ్ల లింకులపై కేంద్రం నిఘా పెట్టిందని, ఎవరైనా, ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తప్పుడు మార్గంలో వెళితే ఎంత పెద్ద నేతనైనా వదిలిపెట్టం అని బండిసంజయ్ పేర్కొన్నారు.

# రైతును రాజును చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)



కోరారు. తమ ప్రభుత్వం ఏ చట్టం చేసినా ప్రజలను భాగస్వాములను చేస్తుందని, సమస్యలను తెలిసిన వారిని పరిష్కారం అడగడం ద్వారా నిజమైన అభివృద్ధికి బాటలు వేస్తుందని చెప్పారు. 'తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ఆ లక్ష్యం నెరవేరడంలో మీ సహకారం కావాలి. రైతుల సమస్యలు పరిష్కారం కావాలి. వ్యవసాయం దండుగ కాదు పండుగ చేయాలి. రైతు రాజు కావాలంటే మీరు కష్టపడి పనిచేయాలి. మీ శ్రమకు ఫీజు తీసుకోండి. కానీ రైతులకు అన్యాయం చేయొద్దు. క్షలాది మంది రైతుల సమస్యలను పరిష్కరించే బాధ్యతలను తీసుకుని మీరు వెళుతున్నారు. మాకెవరూ ప్రతినిధులు లేరు. మాకు సైన్యం లేదు. మీరే మా ప్రతినిధులు, మా సైనికులు మీరే. ప్రభుత్వ ఆలోచనలు, బాధ్యతలను మీ భుజస్కందాలపై పెట్టి పంపుతున్నాం. తెలంగాణ పునర్నిర్మాణం చేసేది మీరే'అని సర్వేయర్లకు సీఎం రేవంత్ తెలిపారు. కార్యక్రమంలో కొత్త లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ధరణిని బంగాళాఖాతంలో వేసి, ప్రజలు మెచ్చే భూభారతి చట్టం తీసుకొచ్చామని తెలిపారు. తెలంగాణ రైతాంగానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల రూపంలో ప్రభుత్వం దీపావళి కానుక అందించిందని చెప్పారు. 3,456 మందికి సర్వే లైసెన్స్‌లు మంజూరు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మందుల సామేల్, టి. రామ్మోహన్‌రెడ్డి, కె.ఆర్. నాగరాజు, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, టీజీఐఐసీ చైర్మన్ టి.నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**21 ఏళ్లకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలి**

చార్మినార్: రాజకీయాల్లో పోటీ చేసి ప్రజాసేవ చేసేందుకు యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని, 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశం కల్పించే విధంగా రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకురావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం రాబోయేరోజుల్లో తాము శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి కేంద్రానికి పంపుతామని చెప్పారు. ఆది వారం చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినోత్సవ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి..కేంద్ర మాజీమంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్‌గాంధీ సద్భావన అవార్డును టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, ఓటుహక్కు వయసు పరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం 21 ఏళ్లకే యువత ఐఏఎస్, ఐపీఎస్ హోదాల్లో ప్రజాసేవ చేస్తుండగా, రాజకీయాల్లో మాత్రం ప్రజాప్రతినిధులుగా కొనసాగడానికి అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జూడోయాత్ర చేపట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని నిరంతరం కొనసాగిస్తామని అప్పుడు ఇచ్చిన హామీ మేరకు.. ప్రస్తుతం కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ కేవలం మన రాష్ట్రంలోనే అమలు జరుగుతోందని మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, జి.చిన్నారెడ్డి, మదన్‌మోహన్, బల్మూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**యాదవులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తాం**

కవాడిగూడ: యాదవులకు రాజకీయ రంగంలో సముచిత స్థానం కల్పిస్తామని...హైదరాబాద్ కా సదర్ ..యాదవుల ఖదర్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులీకుతుబ్‌షాల కాలం నుంచి యాదవులపై నమ్మకం, విశ్వాసం ఉందని, యాదవులకు నమ్మిన వారికోసం ఏదైనా చేసే తెగువ ఉందని చెప్పారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఆధ్వర్యంలో సదర్ వేడుకలను ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ముందుగా, శ్రీకృష్ణ భగవానుడికి, దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను యాదవ ప్రతినిధులు ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యాదవుల పాత్ర అత్యంత కీలకమైందని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత యాదవులకు సముచిత స్థానం లభించిందన్నారు. సదర్ సందర్భంగా ఏర్పాటు చేసిన డప్పుడోలు.. కోలాటం.. బోనాలు, కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జంటనగరాల నుంచి యాదవులు వారి దున్నపోతులను అందంగా అలంకరించి వాటితో చేయించిన విన్యాసాలు అలరించాయి. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుండగా పాత పెద్దమ్మతల్లి దేవాలయ కమిటీ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

# పాక్, అఫ్గాన్ కాల్పుల విరమణ

**::: దోహాలో ఇరుపక్షాల మధ్య చర్చలు సఫలం**

ఇస్లామాబాద్: పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ మధ్య శాంతి దిశగా ముందడుగు పడింది. తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఇరుపక్షాలు ఆదివారం అంగీకారానికి వచ్చాయి. రెండు దేశాల మధ్య సుదీర్ఘకాలం శాంతియుత పరిస్థితులు, స్థిరత్వం నెలకొనేలా చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో కొన్ని రోజులుగా దాడులు, కాల్పులు, ఘర్షణలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇరుదేశాల్లో పలువురు సైనికులు, సామాన్య ప్రజలు, ఉగ్రవాదులు మరణించారు. కాల్పుల విరమణ కోసం పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్, అఫ్గాన్ రక్షణ మంత్రి ముల్లా యాకూబ్ మధ్య ఖతార్ రాజధాని దోహాలో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ చర్చల కోసం ఖతార్, తుర్కియే దేశాలు చొరవ తీసుకున్నాయి. కాల్పులు వెంటనే ఆపేయాలని పాక్, అఫ్గాన్ అంగీకారానికి వచ్చినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే రాబోయే రోజుల్లో తరచుగా సమావేశం కావాలని, శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని, భద్రత, స్థిరత్వానికి కట్టుబడి ఉండాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నట్లు తెలియజేసింది.

# సర్వేయర్లపై గురుతర బాధ్యత

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కార బాధ్యత మీదే**

**త్వరలో గ్రూప్3, గ్రూప్4 నియామకాలు పూర్తి**

**సిఎం లైసెన్స్‌డ్ సర్వేయర్లకు దీపావళి కానుక: మంత్రి పొంగులేటి**



హైదరాబాద్ : దశాబ్దాల తరబడి తీవ్ర అసంతృప్తితో ఉన్న తెలంగాణ రైతాంగానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను అందించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం శిల్ప కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన సర్వేయర్ లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దేద కార్యక్రమం చేపట్టిందని, దీనిలో భాగంగా 3,456 మందికి లైసెన్స్‌లు మంజూరు చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకుని రెవెన్యూలో భాగమైన సర్వే వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆలోచించి దరఖాస్తులను ఆహ్వానించామని చెప్పారు. దీనికి బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన పదివేల మంది దరఖాస్తు చేసుకోగా ఏడువేల మందికి శిక్షణ ఇచ్చామని, వీరిలో 3,456 మంది క్షేత్ర స్థాయిలో తర్ఫీదు పొంది ఎంపికయ్యారని, వీరికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్స్‌లు అందించామన్నారు. నాడు జిపిఓ వ్యవస్థ, భూ భారతి, సాదా బైనామా తదితరాల విషయంలో అలక్షం జరిగినందున సుమారు 9.80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని తమ ప్రజా ప్రభుత్వం దశల వారీగా పరిష్కరిస్తోందన్నారు. చిన్న అవకతవకలు జరుగకుండా, ప్రజలకు వ్యతిరేకంగా పని చేయకుండా ప్రజా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి పొంగులేటి సర్వేయర్లను కోరారు. లైసెన్స్‌లు పొంది సంతోషించినట్లే ప్రజలను కూడా మీ పనులతో సంతోషపడేలా చేయాలని, ప్రభుత్వానికి పేరు తేవాలని కోరుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు.

# నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్దశ

అన్నారు. గత మూడు రోజుల్లోనే మూడు వందల మంది నక్సల్స్ లొంగిపోయారని, అందులో తెలుగు వారు ఎక్కువ మంది ఉన్నారని ఆయన ఆదివారం అంబర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నారు. పదేళ్ళ క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్స్ ప్రభావిత జిల్లాలు, ఇప్పుడు 11కు తగ్గాయని అన్నారు. అవి కూడా నక్సల్స్ రహిత జిల్లాలుగా మారుతాయని, వాటికీ మహర్ధశ పడుతుందన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమొందించాలని కేంద్రం పట్టుదలగా ఉందని ఆయన వివరించారు. 'ఆపరేషన్ కగార్'తో సత్ఫలితాలు వస్తున్నాయని, ఇప్పటికే వందలాది మంది నక్సల్స్ లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. నక్సల్స్ ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. హింస ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమీ సాధించలేరనే సందేశం మరోసారి స్పష్టమైందని ఆయన తెలిపారు. త్వరలోనే దేశంలో నక్సల్స్ రహిత జిల్లాలుగా మాతుతాయని ఆయన చెప్పారు.

## రాష్ట్రంలోని 2,620 వైన్‌షాపులకు 89,344 దరఖాస్తులు

2,620 వైన్ (ఏ4) షాపుల నిర్వహణ కోసం లైసెన్సులు మంజూరు చేసేందుకు తొలి విడత గడువు ముగిసే సమయానికి మొత్తం 89,344 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ శాఖ అధికారికంగా వెల్లడించింది. తద్వారా దరఖాస్తు ఫీజు రూపంలో మొత్తం రూ.2,680 కోట్లు సమకూరింది. ఇది గత రెండేళ్ల కాలానికి దరఖాస్తు ఫీజు రూపంలో వచ్చిన దాని కంటే కొంచెం ఎక్కువ కావడం గమనార్హం. కాగా, ఈ దరఖాస్తు గడువును ఎక్సైజ్ శాఖ మరో మూడు రోజులు పెంచింది. ఈనెల 23 వరకు మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈనెల 23న జరగాల్సిన డ్రాలు ఈనెల 27న తీస్తామని ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. ప్రస్తుతానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే అత్యధికంగా శంషాబాద్ ఎక్సైజ్ జిల్లాలో 8 వేలకు పైగా వచ్చాయి. అత్యల్పంగా ఆసిఫాబాద్‌లో కేవలం 622 దరఖాస్తులు మాత్రమే రాగా, ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను మినహాయిస్తే నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 4,620 దరఖాస్తులు వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి.

**ఎక్సైజ్ జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలివి..**

ఆదిలాబాద్ (711), ఆసిఫాబాద్ (622), మంచిర్యాల (1,617), నిర్మల్ (942), హైదరాబాద్ (2,960), సికింద్రాబాద్ (2,787), జగిత్యాల (1,834), కరీంనగర్ (2,635), పెద్దపల్లి (1,378), సిరిసిల్ల (1,324), ఖమ్మం (4,094), కొత్తగూడెం (3,799), గద్వాల (723), మహబూబ్‌నగర్ (2,360), నాగర్‌కర్నూల్ (1,424), వనపర్తి (676), మెదక్ (1,369), సంగారెడ్డి (4,190), సిద్దిపేట (2,642), నల్లగొండ (4,620), సూర్యాపేట (2,617), భువనగిరి (2,649), కామారెడ్డి (1,444), నిజామాబాద్ (2,633), మల్కాజ్‌గిరి (4,879), మేడ్చల్ (5,203), సరూర్‌నగర్ (7,595), శంషాబాద్ (8,110), వికారాబాద్ (1,750), జనగామ (1,588), భూపాలపల్లి (1,658), మహబూబాబాద్ (1,674), వరంగల్ రూరల్ (1,825), వరంగల్ అర్బన్ (3,012).

# కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ నాయకుల నియామకం

**ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్**

**కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేసే వారికి కచ్చితంగా పదవులు దక్కుతాయి**

**ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ నాయకుల నియామకం జరుగుతుందని ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ పేర్కొన్నారు. పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీల ఆలోచన మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వ నియామకం జరుగుతుందన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఉప్పల్‌లోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుంచి పై వరకు అందరి అభిప్రాయాలకు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,ఎస్ సి సెల్,ఓ బి సి సెల్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్రెసిడెంట్ గా క్యామ మల్లేశం,రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఏకగ్రీవం**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- హైదరాబాద్ నాగోల్ లోని బీరప్ప ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సమావేశంలో ఎగ్గే మల్లేశం,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, క్యామ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కురుమల అభివృద్ధి, పలు అంశాల పై చర్చించారు.ఆ తర్వాత కురుమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి, వర్కింగ్ ప్రెసిడెంట్ లను ఏకగ్రీవం చేశారు.తెలంగాణ రాష్ట్ర %శ్రీశ్రీ%కురుమ సంఘం ట్రస్ట్ ఛైర్మన్ ఎగ్గే మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్రెసిడెంట్ గా క్యామ మల్లేశం ని,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఏకగ్రీవం చేశారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే సేవా ధ్యేయం

**చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి**

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి బీరప్ప నగర్ కాలనీలో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలనీ వాసులు తెలియజేయడంతో, కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు సంతోష్,కృష్ణా రెడ్డి, నార్లకంటి ప్రతాప్,వెంకటేష్,కోటేశ్వరరావు,పి.వెంకటేష్,సాహు,బాల్ రెడ్డి, మధుసూదన్, మంగయ్య, సురేష్, నరేందర్, కుమార్, రాజు,శ్రీకాంత్,తిరుపతి,కొండయ్య పటేల్,మురళీధర్ రావు, రాకేష్, నాగి రెడ్డి,ఎస్.ఎన్.రాజు,సాల్మోహన్ రావు,రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజల మధ్య, ప్రజల సేవలో




కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గార్డెన్ బస్తీ కాలనీలో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలనీ వాసులు తెలియజేయడంతో, కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు ఉప్పల వేణుగోపాల్,నీరుడు రాజేష్,నార్లకంటి ప్రతాప్,శారదా,అనిల్ కుమార్,సురేష్,నర్సింగ్ రావు,అప్పి రెడ్డి,సత్యనారాయణ,శ్రీనివాస్,భాస్కర్,శ్రీకాంత్,మహేష్, సందీప్,భరత్,సాయి కుమార్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య చికిత్స నిమిత్తం లబ్దిదారునికి ఎల్ ఓ సిని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్


కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మల్లుల చంద్ర శేఖర్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సందర్భంగా మరింత వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక స్థోమత లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే కలసిన వెంటనే మంజూరు చేపించి లక్ష యాభైవేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేపించడం జరిగింది. అనంతరం లబ్దిదారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి , సహా మంత్రి, కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, గుబ్బల రమణ, పాటిల్, సతీష్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తన్నీరుతో కలిసి పొలాల వద్ద రైతులతో ఎంపీ వద్దిరాజు మాటామంతీ

పొలాల వద్ద సద్ది తింటున్న మొక్కజొన్న రైతు లతో మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మాటామంతీ జరిపారు.సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ లో ఆదివారం మధ్యాహ్నం వ్యవసాయ బావి వద్ద హరీష్ రావు ఆత్మీయంగా పలకరించారు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి కొద్దిసేపు నేలపై కూర్చొని రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పాలనలో తాము పడుతున్న బాధలను రైతులు హరీష్ రావు ముందు ఏకరువు పెట్టారు. రేవంత్ రెడ్డి అందరిని ఆగం చేస్తున్నడని, సన్న బియ్యం అన్నం ముద్ద అవుతున్నదని,మంచిగా ఉంటలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయక సాగర్ నిర్మించడంతో నీళ్ల ఇబ్బందులు పోయాయని వారు వివరించారు.రెండు కాదు మూడు పంటలు కూడా పండిస్తున్నామంటే మీరు తెచ్చిన కాళేశ్వరం నీళ్ళేనని పేర్కొన్నారు.

వ్యవసాయానికి సరిపడ కరెంట్ ఇవ్వడం లేదని,కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మంచిగా ఉండేనని రైతులు హరీష్ రావుకు చెప్పారు. మిర్చి పంట వేయక ముందు మేము గుడిసెల్లో నివాసం ఉండేవారని,వేశాక భవనాలు నిర్మించుకున్నామంటే మీ దయ వల్లే అని రైతులు చెప్పుకొచ్చారు.తమకు రేవంత్ రెడ్డి సర్కార్ రుణమాఫీ చేయలేదని, మీరు చేయాలని హరీష్ రావును రైతులు కోరారు.





## మాజీ మంత్రి తన్నీరుతో కలిసి నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి నూతన వధూవరులు వినోద్ రావు-అపర్ణలను ఆశీర్వదించారు.సిద్ధిపేట బైపాస్ రోడ్డులో రూరల్ పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పద్మనాయక కళ్యాణ మండపంలో ఆదివారం వినోద్ రావు-అపర్ణల వివాహ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావుతో కలిసి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు వినోద్ రావు-అపర్ణలకు ఆశీస్సులు అందజేశారు.

## తెలంగాణ ప్రజలకు దీపావళి పండుగ, సదర్ ఉత్సవాల శుభాకాంక్షలు

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



దీపావళి (దీపాల పండుగ),సదర్ ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై విజయం సాధించిన మంచికి ప్రతీక ఈ దీపాల పండుగ,వెలుగుల వేడుక అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఇది నరకాసురుడిని వధించిన మంచి రోజు అని, భక్తిశ్రద్ధలతో ధనలక్ష్మికి ప్రత్యేక పూజలు చేసే,సర్వజన హితాన్ని కోరుతూ నోముకునే శుభ దినమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ పర్వదినం సందర్భంగా యాదవ సమాజం సదర్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు.ఈ పర్వదినాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలతో తులతూగాలని,వెలుగులు ప్రసరించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.



## ఎంపీ వద్దిరాజుకు బీఆర్ఎస్ చిన్నకోడూర్ నాయకుల సత్కారం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సిద్ధిపేట జిల్లా చిన్నకోడూర్ నాయకులు శాలువాతో సత్కరించారు.మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సలహా మేరకు ఎంపీ రవిచంద్ర పార్లమెంటులో ప్రస్తావించి మేడ్చెల్ జిల్లా మనోరాబాద్-కొత్తపల్లి రైల్వే మార్గంలో చిన్నకోడూర్ మండల కేంద్రానికి స్టేషన్ మంజూరు చేయించిన విషయం తెలిసిందే.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి చిన్న కోడూరు మండలం గంగాపూర్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ ను పరామర్శించేందుకు వెళ్లారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణ శర్మ,కూర మాణిక్య రెడ్డి,కాముని శ్రీనివాస్,కాముని ఉమేష్ చంద్ర,ఎట్టబోయిన శ్రీనివాస్,ములుకల కనకరాజు,బొడిగె సదానందం,అభిరెడ్డి,కొండం రవీందర్,పాపయ్య,పంపరి కనకయ్య,బంక పిచ్చయ్య,కొలను రఘు తదితర ప్రముఖులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు.



## మాజీ మంత్రి తన్నీరు తదితర ప్రముఖులతో కలిసి స్వర్గీయ విజ్జయ్యకు ఎంపీ వద్దిరాజు నివాళులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తదితర ప్రముఖులతో కలిసి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి స్వర్గీయ విజ్జయ్యకు ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఈనెల 9వతేదీన పరమపదించగా, శ్రీనివాస్ స్వగ్రామం సిద్ధిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం గంగాపూర్ నందు ఆదివారం దశదిన కర్మకాండ జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి ఎంపీ రవిచంద్ర దివంగత విజ్జయ్య చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి, శ్రీనివాస్,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్జెల నగేష్, లింగంపల్లి కిషన్ రావు తదితర ప్రముఖులు హాజరై శ్రీనివాస్ ను పరామర్శించారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు

**ఉత్తర భారతీయులు తెలంగాణ వాసులే..**

**అతి త్వరలో సూర్య దేవాలయం, ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..**

**ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నాం..**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ సముచిత ప్రాధాన్యత..**

**ప్రతి గెలుపులో మీ మద్దతు మరువలేనిది**

**ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్**



పటాన్చెరు : మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని.. జీవనోపాధి కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి తరలి వచ్చి దశాబ్దాలుగా పటాన్చెరు నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజలందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటూ వారి ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

ఆదివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ శివారులో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా దీపావళి పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఏటా ఉత్తర భారతీయులు ఘనంగా నిర్వహించుకునే చట్ పూజ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు ఉత్తర భారతీయులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నామని తెలిపారు. మొదటిసారి ఎంపీటీసీగా ఎన్నికైన నాటి నుండి ఎంపీపీ, మూడుసార్లు పటాన్చెరు ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో వీరి మద్దతు మరువలేనిదని అన్నారు. నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమలలో కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్న ఉత్తర భారతీయులకు ఏదైనా ప్రమాదాలు సంభవించినప్పుడు యాజమాన్యాలతో చర్చించి మెరుగైన నష్టపరిహారాలు అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల అగర్వాల్ రబ్బర్ పరిశ్రమతో పాటు సాయిబాబా సెల్లులోజ్ పరిశ్రమలో ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలకు మెరుగైన నష్టపరిహారం అందించామని గుర్తు చేశారు. ఎప్పుడు ఎటువంటి సమస్య వచ్చినా తనను సంప్రదించాలని.. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

పటాన్చెరు నియోజకవర్గంలోనే స్థిర నివాసం ఏర్పరచుకునేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. గతంలో హామీ ఇచ్చిన విధంగా అతి త్వరలో ఉత్తర భారతీయుల కోసం ఫంక్షన్ హాల్, సాకి చెరువు కట్ట పైన సూర్యదేవుడి ఆలయం నిర్మించబోతున్నామని తెలిపారు. చట్ పూజా సందర్భంగా ఉచితంగా చెరుకు పంపిణీకి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం నాయకులు సందీప్ షా కు సమావేశం ఘన నివాళులు అర్పించింది.. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బీడీఎల్ భానూరు సిఐ విజయ్ కృష్ణ, దశరథ రెడ్డి, వెంకటరెడ్డి గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, రాజన్ సింగ్, రామచంద్రారెడ్డి, సంఘం ప్రతినిధులు సంజయ్ సింగ్, నీరజ్, జై కిషన్, టింకు, రవికుమార్, దిలీప్ గుప్తా, బుగోల్, యోగేష్, పాండే, నరేందర్, పింటూ సింగ్, దినోత్, చోబె, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థినీ విద్యార్థులను క్రీడలను తిలకించేందుకు గచ్చిబౌలి స్టేడియంకు తీసుకువెళ్లిన ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(వాయిస్ టుడే): గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ను వీక్షించడానికి ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం శనివారం నాడు తమ చిన్నారులను తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితం లో క్రీడలు ఎంతో ప్రాముఖ్యమని, క్రీడలు చిన్నారుల మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి అని అందుకే మా పాఠశాల లో క్రీడలకు పెద్ద పీట వేస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా బుధవారం నాడు జరిగిన టోర్నమెంట్ లో సొంటిరెడ్డి పున్నారెడ్డి మరియు వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్యా పున్నారెడ్డి విజేతలకు ఎం ఏ ఎన్ అఫ్ ది మ్యాచ్ మరియు ఇతర బహుమతులను అందచేశారు.

## జగత్తిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావలే.. దీపావళి పండుగ.. ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి

**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ట రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయించగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసురుని వధించి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురుని అంతమొందించిన చతుర్థశిని నరకచతుర్దశి గా సంతోషంగా ప్రజలు జరుపుకుంటారన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగత్తును జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని,అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీప్తులు వెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## అందరూ ఆహ్వానితులే సదర్ సమ్మేళనం 2 నవంబర్ 2025 రోజున

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట మల్లన్న ఆలయ ప్రాంగణంలో జెకె శేఖర్ యాదవ్ సదరు కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నవంబర్ 2 తారీకు జగద్గిరిగుట్టలో జరిగే 16వ సంవత్సర జగద్గిరిగుట్ట సదర్ సమ్మేళనాన్ని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సదర్ సమ్మేళనంగా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ యొక్క సదరుకు వైస్ చైర్మన్‌గా అంజలి యాదవ్ అధ్యక్షులుగా జగదీష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా సాదు యాదవ్ ను ట్రెజరర్ ఎర్రగొల్ల నాగరాజు యాదవ్ శేఖర్ యాదవ్ నియమించారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ యొక్క సదర్ సమ్మేళనం నవంబర్ రెండో తారీఖున కనుల పండుగ గా జరుపుకోవాలని ఈ యొక్క సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ యాదవ సోదరులు శ్రేయోభిలాషులు అత్యధికంగా పాల్గొని ఈ యొక్క సదన్ను దిగ్విజయం చేయాలని పార్టీలకు అతీతంగా జరుపుకొని మంచి సాంప్రదాయాన్ని భావితరాలకు అందియాలని శేఖర్ యాదవ్ కోరారు ఈ యొక్క కార్యక్రమంలో కుమార్ యాదవ్ రాజు యాదవ్ శ్రీకాంత్ ఆంజనేయులు నరసింహ శేఖర్ బాలు శ్రీకాంత్ మరియు కుల బంధువులందరూ పాల్గొన్నారు.

## దీపావళి దివ్వెలు ప్రతి ఇంటిలో వెలుగులతో నిండాలి.. దీపావళి పండుగను.. ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలి

**– భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ఠ రక్షణకు ప్రతీకగా నిలుస్తుందనిభువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గం ప్రజలందరికీ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయించగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసురుని వధించి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురునిఅంతమొందించిన చతుర్థశిని నరకచతుర్దశి గా సంతోషంగా ప్రజలుజరుపుకుంటారన్నారు.జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగత్తును జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని,అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీప్తులు వెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గ ఆత్మీయ ప్రజలందరికీ, అభిమానులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## మాజీ న్యాయమూర్తి చలమేశ్వర్ చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీలు

**అమీన్పూర్ చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో యునక్స్ సన్రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ అండర్ 13 ర్యాంకింగ్ టోర్నమెంట్ ముగింపు**

పటాన్‌చెరు : సంగారెడ్డి జిల్లా అమీన్పూర్‌లోని చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఆరు రోజుల పాటు హోరాహోరీగా జరిగిన యునక్స్ సన్రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ అండర్ 13 ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా వచ్చిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర సింగిల్స్‌లో 511, డబుల్స్‌లో 143, బాలికల సింగిల్స్‌లో 287, డబుల్స్‌లో 79 మ్యాచ్‌లు సహా మొత్తం 1029 ఈవెంట్స్‌ను అకాడమీ విజయవంతంగా నిర్వహించింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్, చేతన్ ఆనంద్‌తో కలిసి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా జస్టిస్ చలమేశ్వర్ మాట్లాడుతూ, "మేము చదువుకున్న రోజుల్లో క్రీడలకు ఇన్ని సౌకర్యాలు ఉండేవి కావు" అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వంటి అత్యాధునిక సెంటర్ల ద్వారా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లడానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అకాడమీ సౌకర్యాలు క్రీడాకారుల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన కొనియాడారు.

## 26.4 కిలోల గంజాయి స్వాధీనం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 3, ముత్తంగి సర్వీస్ రోడ్డు సమీపంలో ఆటోలో తరలిస్తున్న 26.4 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్న పటాన్చెరు పోలీసులు. నిందితుడు ఆంధ్రప్రదేశ్ నుండి ఒడిస్సా కు చెందిన ఘని అనే వ్యక్తికి ఇట్టి గంజాయిని సరఫరా చేస్తే 50,000 నగదు వస్తుందని బేరం కుదుర్చుకున్న ఆటో డ్రైవర్ నిషాద్ వీరేంద్ర కుమార్. నిందితున్ని అరెస్టు చేసి, అతని వద్ద నుండి గంజాయి తరలిస్తున్న ఆటో, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించిన పటాన్ చెరు పోలీసులు.

## దేశీయ కోళ్ల పెంపకం, బ్రౌన్ ఎగ్ ఫార్మింగ్ ద్వారా యువతకు ఉపాధి, ప్రజలకు ఆరోగ్యం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(వాయిస్ టుడే): నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని గండిమైసమ్మ మియాపూర్ ప్రధాన రహదారిలో అన్మోల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఇండ్ బ్రో చికెన్ అండ్ బ్రౌన్ ఎగ్స్" ఔట్ లెట్ ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశీయ కోళ్ల పెంపకం, బ్రౌన్ ఎగ్ ఫార్మింగ్ ద్వారా యువతకు ఉపాధి, ప్రజలకు ఆరోగ్యం లభిస్తుందన్నారు. నేటి ఆధునిక జీవనానికి ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, నాయకులు సాంబశివ రెడ్డి, జశ్వంత్, స్టాలిన్ రెడ్డి, ప్రదీప్, నిరుడు యాదగిరి, మల్లేష్, మెహబూబ్, సలీం, ఎన్ఎంసి యువజన విభాగ నాయకులు ప్రవీణ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లో చేరికలు

జూబ్లీహిల్స్, 19 అక్టోబర్ (వాయిస్ టుడే )వెంగల్ రావు నగర్ డివిజన్ యాదగిరి నగర్ లో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బంటీ యాదవ్ మరియు వారి స్నేహితులు సురేష్ రెడ్డి..మజీద్. వంశీ.. చింటూ నరేష్ ఇతరులు పాల్గున్నారు ఈ కార్యక్రమంలో రహేమాత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి.. రాజశేఖర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ మల్లేష్ యాదవ్ ఇతరులు పాల్గొన్నారు.

## జగత్తిని జాగృతం చేసే.. చైతన్య దీప్తుల వెలుగులే.. దీపావళి పండుగ ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి

**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ఠ రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

పేర్కొన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలందరికీ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయించగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసురుని వధించి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురునిఅంతమొందించిన చతుర్థశిని నరకచతుర్దశిగా సంతోషంగా ప్రజలు జరుపుకుంటారన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగత్తును జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని,అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీప్తులు వెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు ప్రజలందరికీ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.







# యాదవ సోదరుల ఖదర్, హైదరాబాద్ కా సదర్

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): యాదవ సోదరుల ఖదర్ హైదరాబాద్ కా సదర్ అని సీఎం ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్,ఇందిరాపార్క్, ధర్నా చౌక్ ప్రాంతంలో ఆదివారం శ్రీకృష్ణసదర్ సమ్మేళన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళన కార్యక్రమము నిర్వహించారు. ఈ సదర్ ఉత్సవంలో దున్నపోతుల అలంకరణ, వాటి విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నమ్మిన వారికోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా యాదవులు అండగా నిలబడుతారని, వారి అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారిందని, యాదవ సోదరులు నమ్మకానికి మారుపేరని, ప్రశంసించారు. అదేవిధంగా తెలంగాణ ఏర్పాటులో, అభివృద్ధిలో యాదవుల కీలక పాత్ర ఎంతో ఉందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించి,నిధులుఅందిస్తున్నామన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో యాదవ సోదరుల సహకారం ఎంతో అవసరం అన్నారు.యాదవ సోదరుల సమస్యలకు సంబంధించి పరిష్కరించే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్,బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు రాంచందర్ రావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సదర్ సమ్మేళన ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యాదవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆదివారం రోజు నా కాంగ్రెస్ పార్టీ బి.ఫామ్ నవీన్ యాదవ్‌ను అందజేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

– జూబ్లీహిల్స్ (వాయిస్ టుడే)



# పిల్లలకు ఆస్తులు కంటే మంచి విద్యను అందించాలి

## కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి.....

సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తుల కంటే మంచి విద్యను అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంబర్‌పేట మండల రికగ్నైజ్డ్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవించి, సన్మానించే కార్యక్రమం తో పాటుగా పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులను ఆశీర్వదించే కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు.పిల్లల విద్య విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించి దగ్గర ఉండి చదివించాలనీ, తల్లిదండ్రులు అందరినీ ఇదే కోరుతున్నాననీ అన్నారు. ఈ సందర్భంగా అవార్డ్స్ అందుకున్న విద్యార్థుల కు, టీచర్స్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహ కరమైన కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మంచి పోటీతత్వం పెరుగుతుందనీ, వారు చేసిన కష్టానికి ఫలితం, గుర్తింపు దక్కిందనే సంతృప్తిని ఇస్తుందన్నారు. నేటి సమాజంలో అందరికీ విద్య ముఖ్యమైనదిగా మారిందనీ చెప్పారు. గతంలో బడిలో పిల్లలను చేర్పించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టేదనీ, కాలక్రమేణా అది మారి తల్లిదండ్రులే పిల్లలను స్వతహాగా పాఠశాలకు పంపిస్తున్నారన్నారు. ఈ మంచి మార్పు సమాజంలో కనిపిస్తుందనీ, ఇది మన దేశ అభివృద్ధికి శుభసూచకం అని చెప్పారు. తమ పిల్లలు స్వతహాగా తమ కాళ్ల మీద తాము నిలబడేలా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తున్నారు, పేదలకైనా ధనవంతులకైనా చదువు అనేది ముఖ్యమైనదిగా మారిందన్నారు. నేడు దేశంలోని ప్రముఖులంతా పేరు తెచ్చుకున్న వారంతా నాడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని వచ్చినవారేనని, పిల్లలకు కానీ, తల్లిదండ్రులకు కానీ ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు వద్దనీ సూచించారు. అంబర్‌పేట లోని స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులకు ఫీజుల విషయంలో ఇబ్బంది కలగకుండా చూస్తున్నాయనీ, విద్య అనేది విద్యార్థులకు తప్పనిసరినీ తెలియజేశారు. డిమాండ్ కు తగ్గ కోర్సులు చదువుకోవడం ముఖ్యం. ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకురావడం జరిగింది. మాతృభాషకు కూడా నూతన విద్యా విధానంలో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆంగ్లంతో పాటు మాతృభాష అయిన తెలుగుపై దృష్టి పెట్టాలనీ, ఆంగ్ల భాషతో పాటు మాతృభాషను ప్రోత్సహించాలనీ సూచించారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని ఎఐసిసి పరిశీలకులకు దరఖాస్తు

– భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహీంగీర్



యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోరుతూ ఎఐసిసి పరిశీలకులు శరత్ రవుట్ ఒరిస్సా మాజీ మంత్రివర్యులు మట్ట రాగమయి శాసనసభ్యులు సత్తుపల్లి, రంగనాథ్ పిసిసి పర్యవేక్షకులకు నా బయోడేటా నేను పార్టీ కొరకు ప్రజల కొరకు చేసిన సేవా కార్యక్రమాలను జతచేసి వారికి ఆదివారం రోజు అందజేశానని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహీంగీర్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు నేను చేసిన ప్రజాసేవకు పార్టీ సేవకు బర్రె జహంగీర్ కు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కానీ అవకాశాలు ఇవ్వాల్సి ఉందని, ప్రజల్లో బలమైన అభిప్రాయం ఉంది నా నాయకత్వం నైపుణ్యాన్ని కష్టపడే తత్వాన్ని ప్రజలను ఉత్తేజపరిచే నా ఉపన్యస ధోరణి అన్నింటికంటే నిజాయితీగా కూడా, నా జీవితాన్ని గమనించిన ప్రజలు బాధపడుతూ ఉంటారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి నాకు దళిత మాదిగ సామాజిక వర్గానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పజెపితే పార్టీలో అద్భుతమైన నాయకులను సేవకులను తయారు చేయగలను కాబట్టి పార్టీ అన్ని విషయాలను గమనలోకి తీసుకొని నన్ను అధ్యక్షులు గా నియమిస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కానీ భవిష్యత్తులో జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని విజయ పదంలో నడిపించగలుగుతానని ప్రకటిస్తున్నాను. కావున పార్టీ పెద్దలు దీర్ఘంగా ఆలోచించి, ప్రభుత్వ నిఘా వర్గాల ద్వారా ప్రజల అభిప్రాయాన్ని ప్రజా పరిగణలోకి తీసుకుని జిల్లా పార్టీ అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని పార్టీ హైకమాండ్ను కారు కోరుతున్నారన్నారు.



# మాణికేశ్వరనగర్కు అంతిమయాత్ర రథ వాహనం వితరణ

సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): బస్తీలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా మాణికేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులంతా కలిసి అసోసియేషన్ ద్వారా మాణికేశ్వర్ నగర్ బస్తీకి 'అంతిమ యాత్ర రథం' వాహనాన్ని వితరణగా ఇవ్వాలనీ ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు ఆ వాహనం నిమిత్తం రూ.50 వేలు గండికోట కుమార్ అందజేయగా, ఇతర సభ్యులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో మాణికేశ్వర్నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.కుమార్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్. ప్రధాన కార్యదర్శి అంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోదాస్ నరసింహ, జాయింట్ సెక్రటరీ, హరి, కోశాధికారి పి. శ్రీనివాస్, ఆర్గనైజర్ వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ కుమార్ తదితరులున్నారు. అంతిమ యాత్ర రథానికి ఆర్థిక సహాయం అందించిన గండికోట కుమార్ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# ముషీరాబాద్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే ముఠా గోపాల్



సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజల జీవితాల్లో ప్రగతి వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ శుభాకాంక్షలు తెలిపారు. అజ్ఞానపు తమస్సును తొలగించుకునీ, ప్రతీ మనిషి తనలో జ్ఞానపు ఉషస్సులను వెలిగించుకోవాలనే స్ఫూర్తిని దీపావళి పర్వదినం అందిస్తుందని ముఠా గోపాల్ అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలన రాష్ట్రంలో ప్రగతి వెలుగులు పంచిందని, తెలంగాణ ప్రజల జీవితాలలో కమ్ముకున్న చీకట్లు తొలగి ఆనందపు వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రతి గడపలో ఆనందం వెల్లివిరియాలని ప్రార్థించారు.



# రాబోవు ఎన్నికలలో అవకాశం ఉన్నచోట పోటీ చేయాలి

– తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్

## కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేత..రాజకీయంగా ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యం..

భువనగిరి యాదాద్రి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి ):– కుమ్మరులు అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ కోశాధికారి ఆమంచి రాజలింగం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం నూతన కమిటీ కి నియామాకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో అవకాశం ఉన్నచోట తప్పనిసరిగా మనం పోటీలో నిలవాలని సూచించారు. కుమ్మరి హక్కుల సాధన కోసం రాబోవు రోజులలో కార్యచరణ సిద్ధం చేస్తామని తెలిపారు. నియామకపు పత్రాలు అందుకున్న వారిలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్ కోశాధికారి తాడూరు ఆంజనేయులు అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశం వృత్తిదారుల విభాగం జిల్లా అధ్యక్షులు చిన్నగారి కృష్ణ ఉద్యోగ విభాగం అధ్యక్షులు తాడూరి సత్యం లీగల్ సేల్ విభాగం అధ్యక్షులు తాడూరి బాల మల్లేష్ రాజకీయ విభాగం అధ్యక్షులు మార్పాకుల బిక్షపతి జీవిలికపల్లి వెంకట్ లతో పాటుజిల్లా ఉపాధ్యక్షులు చినగారి బలరాం లకు నియామాకపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ విభాగ అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్ యువత విభాగం అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు కుమ్మంబటి సత్యనారాయణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లో గోల్డ్ మెడల్స్ సాధించడం గర్వకారణం

## కరాటే కోచ్ కె.సత్యనారాయణ గౌడ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 19(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ 3వ రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ 2025 డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ టెంపుల్ ఫంక్షన్‌లో వేణు కుమార్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మూసాపేట్ నుండి 20 మంది విద్యార్థులు టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరాటే కోచ్ కె.సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వారు ఎంచుకున్న క్రీడల్లో నిపుణులైన నిష్ణాతులైన కోచ్ ద్వారా శిక్షణ తీసుకుని క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ముఖ్యంగా క్రీడాకారులకు నిత్యం వ్యాయామంతో పాటు మానసిక ఒత్తిడికి లోనవకుండా శరీరం దేహదారుఢ్య ఎంతో అవసరం అన్నారు. పగడాల ప్రణవి బంగారు పథకం సాధించడం విద్యార్థినీ విద్యార్థులు కరాటే క్రీడల్లో ప్రత్యర్థులపై అసాధారణ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి చేరుకుని కానీ తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, గురువులకు చిరస్థాయిగా నిలిచిపోయే పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం క్రీడాకారులు 12 గోల్డ్ 5 స్లివర్ 3 బ్రౌన్స్ మెడల్స్ కరాటే కోచ్ కె.సత్యనారాయణ గౌడ్ 1. పగడాల ప్రణవి బంగారు పతకం 2. రాంచరన్ బంగారు పతకం 3.నందన్ బంగారు పతకం 4. సాత్విక్ బంగారు పతకం 5. బావేష్ బంగారు పతకం 6. వునీత్ బంగారు పతకం 7. వివాన్ 8. విహాన్ 9. వర్షిని 10. రేవంత్ 11. షణ్ముక్ ప్రియ 12. రామ్‌చరణ్ 13. వర్షిత 14.




కేర్‌హుడ్ స్కూల్‌కు చెందిన దుర్గేష్ 15 మోహిత్ 5 మంది విద్యార్థులు మొత్తం 5 మంది బంగారు పతకాలు సాధించారు 1. సుధారాణి గోల్డ్ మెడల్ 2. లిఖితా శ్రీ గోల్డ్ మెడల్ 3. రాంచరన్ గోల్డ్ మెడల్ 4. భువన శ్రీ గోల్డ్ మెడల్ 5. హిమాబిందు గోల్డ్ మెడల్ కరాటే కోచ్ కె ప్రేమలత కె సత్యనారాయణ గౌడ్ తెలిపారు.



ఆదివారంరోజు భువనగిరి బైపాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్ గతో, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి తో డిసిసి అధ్యక్షుడి ఎంపికపై జరిగిన అభిప్రాయ సేకరణలో పాల్గోన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి,బీబీనగర్, పోచంపల్లి,వలిగొండ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


– యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి)



## భువనగిరి ప్రధాన రోడ్డు (మీడియన్ భాగం) సుందరీకరణ కొరకు శంకుస్థాపన

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి పర్యటించారు. భువనగిరి ప్రధాన రోడ్డు (మీడియన్ భాగం) సుందరీకరణ కొరకు నేడు శంకుస్థాపన చేయడం జరిగింది. 1953లో ఏర్పడ్డ మున్సిపాలిటీలో ప్రధాన రోడ్లు బాగాలేవని,వాటి మరమత్తులకు శ్రీకారం చుట్టామన్నారు. పట్టణంలో పలు చోట్ల నిత్యం ప్రమాదాలుజరుగుతున్నాయని,వాటి నివారణకు సంబంధిత అన్ని శాఖలతో అనుమతులు పొంది ఇరువైపులా రోడ్డు వైడింగ్ చేపట్టనున్నామన్నారు. భువనగిరిని సుందరంగా ఉంచడమే మా ప్రధాన లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



## సుదర్శన హెూమం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా సుదర్శన హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. విష్ణువు ధరించిన దివ్య చక్రమైన సుదర్శనుడికి సమర్పించే అత్యంత ప్రభావంతమైన అగ్నికర్మ. భక్తులకు దైవిక శక్తి సమకూరుతుంది. అని అనర్థాలు తొలగిపోతాయి. అందుకే యాదగిరి దేవస్థానంలో సుదర్శన హెూమాన్ని భక్తులు జరిపించుకుంటారు. హెూమ ద్రవ్యాలతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ప్రపంచ అనుభూతికి లోను తీస్తుంది. దేవస్థాన వేద పండితులు శాస్త్రోక్తంగా, నియమబద్ధంగా, ఆలయ అర్చకులు ప్రతిరోజు హెూమం వైభవంగా సుదర్శన హెూమం నిర్వహించారు.

## దీపాల కాంతులవలె ప్రతి ఇంటా దీపావళి పండుగ వెలుగులు నిండాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి**

**చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి.. పండుగ సందర్భంగా ప్రజలందరికీ దీపావళిశుభాకాంక్షలు..**
**జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి**



యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):– చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపు కుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లి విరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి,చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి సూచించారు.






# వసన్ ఐ కేర్ - ఎఎస్జీ హాస్పిటల్ నుండి దీపావళి ప్రత్యేక సేవా కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్ 19: దీపావళి పండుగ సందర్భంగా వసన్ ఐ కేర్ – ఎఎస్జీ హాస్పిటల్ పిల్లల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది. పటాకుల వల్ల కంటిగాయాలు పొందిన 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత కన్సల్టేషన్ మరియు అవసరమైన శస్త్రచికిత్సలు అందించనున్నట్లు వైద్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 15 నుండి 24 వరకు వసన్ ఐ కేర్ యొక్క అన్ని బ్రాంచీలలో అందుబాటులో ఉంటుంది. రోగుల నుంచి ఫార్మసీ, అనస్తీషియా మరియు ఆప్టికల్ సేవలకే కేవలం వ్యయాన్ని వసూలు చేస్తారు. మిగతా వైద్య సేవలు పూర్తిగా ఉచితం.

### పటాకుల వల్ల కంటిగాయాలపై ఆందోళన

దేశవ్యాప్తంగా గత ఏడాది సుమారు 2,000 పటాకుల కారణంగా కంటిగాయాల కేసులు నమోదయ్యాయి. వీటిలో 60 శాతం పిల్లలే, అలాగే 10 శాతం కేసుల్లో శాశ్వత దృష్టినష్టం జరిగినట్లు వైద్య నిపుణులు తెలిపారు. దీపావళి సమయంలో జరిగే అత్యవసర కంటిగాయాల్లో సుమారు 20 శాతం పటాకుల వల్లనే సంభవిస్తుండగా, వీటిలో ఎక్కువగా 15 సంవత్సరాల లోపు బాలురు ప్రభావితమవుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లల కళ్లను రక్షించేందుకు వసన్ ఐ కేర్ సమాజ సేవా భావంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

### దీపావళి సందర్భంగా కంటిగాయాలు నివారించేందుకు సూచనలు

పటాకులు వెలిగించేప్పుడు రక్షణ కళ్లజోడు (సేఫ్టీ గాగుల్స్) ధరించాలి.

కనీసం 5–6 మీటర్ల దూరం పాటించాలి.

పిల్లలు పటాకులు వెలిగించేటప్పుడు పెద్దవారి పర్యవేక్షణ తప్పనిసరి.

ఇంట్లో తయారు చేసిన లేదా అనధికార పటాకులు వాడకూడదు.

పర్యావరణానికి అనుకూలమైన పటాకులు మాత్రమే ఉపయోగించాలి.

దీర్ఘదూపదండ (అగరబత్తి)తో పటాకులు వెలిగించాలి.

పేలని పటాకులను దగ్గరగా వెళ్లి చూడకూడదు.

గాయం జరిగిన వెంటనే కళ్లను రుద్దకూడదు, ఒత్తిడి చేయకూడదు.

కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుపోతే తీయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 571 2222 ద్వారా సహాయం పొందవచ్చు.

### వసన్ ఐ కేర్ గురించి

వసన్ ఐ కేర్ భారతదేశంలో అగ్రగామి నేత్ర ఆసుపత్రుల శ్రేణి. ఆధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన నేత్ర వైద్యుల బృందంతో ఉత్తమ సేవలను అందిస్తోంది.

సమాజానికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, నిరోధక సంరక్షణను ప్రోత్సహించడం, సురక్షిత పండుగలను జరపడం సంస్థ ప్రధాన లక్ష్యం.

### మంత్రి జీ. కిషన్ రెడ్డికి వసన్ ఐ కేర్ డాక్టర్ల దీపావళి శుభాకాంక్షలు

వసన్ ఐ కేర్ డాక్టర్లు ‿ డా. రతన్, డా. నవీన్, డా. కిషన్, డా. ప్రసాద్ ‿ కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి సత్కరించి, బహుమతులను అందజేస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

"ఈ దీపావళి మన కళ్లలో వెలుగులు నింపే పండుగ కావాలి ‿ గాయాలు కాదు. పిల్లల కళ్లలో వెలుగులు మెరుస్తూ ఉండేలా, సురక్షితంగా దీపావళి జరుపుకుందాం.

## దీపావళి శుభాకాంక్షలు

**– అనుమాండ్ల తిరుపతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, తొర్రూరు**



తొర్రూరు, అక్టోబర్ 20 (వాయిస్ టుడే): పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా రైతు సోదర సోదరీమణులందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు అని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రజలకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుర్మార్గంపై సద్గుణం సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు సహా పలు మండలాల్లో నివసించే ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల కష్టమే దేశానికి అసలైన వెలుగు అని, వారి శ్రమతో పండిన పంటలు ప్రతి ఇంటిలో ఆనందం, ఆర్థిక సంతృప్తి నింపాలని ఆకాంక్షించారు. ఈ దీపావళి ప్రతి కుటుంబానికి సంతోషం, శాంతి, సమృద్ధి చేకూర్చాలని కోరారు. ప్రజలందరూ ఐకమత్యం, స్నేహభావం, ప్రేమతో పండుగ జరుపుకొని వెలుగులా ప్రకాశించాలని పిలుపునిచ్చారు. "రైతు చెమట చుక్కలే మన సమాజానికి వెలుగు.. ఈ దీపావళి ఆ వెలుగు ప్రతి ఇంటిలో ప్రసరించాలని కోరుకుంటున్నాను," అన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు



**– బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య**

పెద్దవంగర, అక్టోబర్ 20 (వాయిస్ టుడే): పెద్దవంగర మండల ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు.. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగను ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పరస్పర ప్రేమ, ఐకమత్యం, సోదరభావంతో పండుగను జరుపుకుంటూ సమాజంలో సత్సంబంధాలను బలపరచాలని కోరారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, సంతోషం, శాంతి, సమృద్ధి నింపాలని ఆయన ఆకాంక్షించారు. "వెలుగుల పండుగ అందరికీ కొత్త ఆశలు, ఉత్తేజం, విజయాల దారిని చూపించాలని కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబం ఆనందం, ఐకమత్యం, సంతోషంతో మెరవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 19: ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



## దీపావళి రోజు యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజల

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: దీపావళి సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ ఇవో రవికుమార్ తెలిపారు. ఉదయం 3.30 కి సుప్రభాతం, ఉదయం 4.15 నుండి 4.45 వరకు ఆస్థాన మంగళ హారతులు, ఉదయం 4.45 నుండి 5.45 తిరువారాధన, బాలభోగం,ఆరగింపు, ఉదయం 5.45 నుండి 6.45 వరకు నిజాభిషేకం, ఉదయం 6.45 నుండి 7.15 వరకు సహస్రనామార్చన, దీపావళి సందర్భంగా ఉదయం జరిగే స్వామి వారి సుప్రభాత సేవలో భక్తులకు దర్శనాలు ఉండవని చెప్పారు. ఉదయం మంగళహారతులు సాయంత్రం ధనలక్ష్మి పూజలు నిర్వహిస్తారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కొండపైన దీపాలు వెలిగిస్తారు. కార్తీక మాసం సందర్భంగా శివకేశవులుగా ఆరాధిస్తారు.ం

## పేకాటశిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**పేకాట ఆడుతూ పట్టుబడిన మాజీ ఎమ్మెల్యే,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్**

**మాజీ కార్పొరేటర్ తో పాటు మాజీ మంత్రి సోదరుడు ప్రస్తుత కార్పొరేటర్**

**13మంది అరెస్ట్.. భారీగా నగదు, ప్లేయింగ్ కార్డులు,15 మొబైల్ ఫోన్లు స్వాధీనం..**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: వరంగల్ నగరంలోని కొత్తవాడలో పక్కాసమాచారంతో పేకాట ఆడుతున్న శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడిచేసి భారీగా నగదు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తవాడలో గల వరంగల్ మాజీ ఎమ్మెల్యే దోనెపూడి రమేష్ బాబు నివాసంలో భారీస్థాయిలో పేకాట ఆడుతున్నారన్న పక్కాసమాచారంతో టాస్క్ ఫోర్స్ సిఐ సార్ల రాజు అతని బృందంతో కలిసి పేకాట శిబిరంపై దాడిచేయగా మాజీ ఎమ్మెల్యే దోనేపూడి రమేష్ బాబు తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.రమేష్ బాబు, హనుమకొండ శాయంపేట కు చెందిన మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, మాజీ మంత్రి సోదరుడు ప్రస్తుత కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్ లతోపాటు మరో పది మందిని పోలీసులు అరెస్టు చేశారు వారి వద్ద నుండి 3లక్షల 68వేల 530 రూపాయల నగదు, ప్లేయింగ్ కార్డులు,నాణేలతో ఆడుతున్న టోకెన్లు మరియు 15 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దాడి అనంతరం, పట్టుబడ్డ వారిని మరియు సీజ్ చేసిన వస్తువులను మట్వాడ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పోలీసులు పట్టుకున్న వారిలో దోనెపూడి రమేష్ బాబు, టి.రమేష్ బాబు, కార్పొరేటర్ బస్వరాజు కుమార్, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, గూడూరు హరిబాబు, వలుపదాసు సదానందం, నోముల తిరుపతి రెడ్డి, రాచర్ల శ్రీనివాసరావు, నీలం రాజ్‌కిషోర్, పరిషాల నాగరాజు, చింతం సంతోష్, సయ్యద్ జావీద్, పుట్ట మోహన్ రెడ్డి, మేరు వీరేశం లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టుచేసి మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు సేవలందిస్తాం

తొర్రూరు, అక్టోబర్ 19 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో నిరుపేదలకు సేవలందిస్తామని క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య అన్నారు.ఆదివారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఉన్న నిరుపేద గుడిసేవాసులకు నెల రోజులకు సరిపడ నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ,పేద మహిళలకు చీరలు,పేద ప్రజలకు దుప్పట్లు,టీ షర్ట్ లు, టవల్స్, పెద్ద ముప్పారం లో లయన్ దారం కుమారస్వామి ఏర్పాటు చేసిన అమ్మ ఒడి ఆశ్రమంలో వృద్ధులకు పరుపులు, దిండ్లు, వారం సరిపడ్డ కూరగాయలు, నెల రోజులకు సరిపడ్డ నిత్యవసర సరుకులు, 25 కేజీల బియ్యం, స్టీల్ ప్లేట్లు, పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలని ఉద్దేశంతో ప్రతి ఏడాది పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. పేదరికంలో జీవిస్తున్న ప్రజలు వారిని బయటకు తీర్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు పోరాటాలు వృధానే అవుతున్నాయని, పేదరికంతో కొంతమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. సేవలు చేయడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జెర్సీ చిదిరాల నవీన్,క్లబ్ సెక్రటరీ లయన్ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## తొర్రూరుమండల ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతనకార్యవర్గం

తొర్రూరు, అక్టోబర్ 19 వాయిస్ టుడే : ఫాస్టర్స్ ఫెలోషిప్ తొర్రూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గానికి అధ్యక్షునిగా పాస్టర్ ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఫాస్టర్ కెవి పీటర్, కోశాధికారిగా పాస్టర్ ధర్మారపు మహేందర్, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ ఈనపెల్లి యాకోబు, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ సంతోష్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ వెల్తూరి తిమోతి, పాస్టర్ భూక్య వెంకన్న నాయక్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఫాస్టర్ ఫెలోషిప్ తొర్రూర్ మండల శాఖ నూతన కార్యవర్గానికి గౌరవాధ్యక్షుడిగా గుండాల నరసయ్య, ముఖ్య సలహాదారులుగా బిషప్ ధర్మారపు డేవిడ్ రాజు, పాస్టర్ సుకుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బిషప్ ధర్మారపు డేవిడ్ రాజు మాట్లాడుతూ పాస్టర్ ఫెలోషిప్ తొర్రూర్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఆల్మైటీ క్రైస్ట్ సర్వెంట్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు జి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్మైటీ క్రైస్ట్ సర్వెంట్స్ ఫెలోషిప్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిషప్ ధర్మారపు డేవిడ్ రాజు, బిషప్ ఏ ఆనందరావు, ఫాస్టర్ సిహెచ్ విక్టర్ పాల్, పాస్టర్ పాల్ రాజ్, పాస్టర్ ఏసేపు, తొర్రూరు డివిజన్ కార్యదర్శి కండే డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ ఇండియా నేషనల్ సి ఎస్ ఆర్ అవార్డ్స్ 2025 సదరన్ రీజియన్ దక్కించుకున్న నవ లిమిటెడ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 19: ఈ నెల 17న బెంగళూరులో చాంచారి పెవలియన్ వేదికగా జరిగిన రోటరీ ఇండియా నేషనల్ సి ఎస్ ఆర్ అవార్డ్స్ 2025 సదరన్ రీజియన్ కార్యక్రమంలో భాగంగా అతిథి ప్రెసిడెంట్ ,ఫిక్కీ , ఉమా రెడ్డి చేతుల మీదుగా నవ లిమిటెడ్ ప్రతినిధులు ప్రెసిడెంట్ యూనిట్ హెడ్ రేర్ అడ్మిరల్ ఎల్.వి.శరత్ బాబు(వి ), కంపెనీ సెక్రటరీ %ఃడ% వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.రాజు జనరల్ మేనేజర్ సి.ఎస్.ఆర్ ఎంజీఎం ప్రసాద్ అవార్డును అందుకున్నారు. సామాజిక కార్యక్రమాలు (ఆరోగ్యం, విద్య, జీవనోపాదులు ఇతర కార్యక్రమాలు)ద్వారా సామాజిక అభివృద్ధికి ' నవ లిమిటెడ్' చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు దక్కిందని వైస్ ప్రెసిడెంట్ యూనిట్ హెడ్,తెలంగాణ ఆపరేషన్స్ రేర్ అడ్మిరల్ ఎల్.వి శరత్ బాబు(వి) తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఫ్ ఎల్ టి ఎల్ టి ఆర్ టి ఎన్ కే.పి నగేష్, డైరెక్టర్ రోటరీ ఇంటర్నేషనల్ ,అతిథిగా ఉమా రెడ్డి ,ప్రెసిడెంట్,ఫిక్కి, డి.జి వినోద్ సరౌజి, పిడిజి ఆర్.టి.ఎన్ జితేంద్ర అనేజ, ఆర్.టి.ఎన్ రామ్ కుమార్ శేషు, ఆర్.టి.ఎన్ త్రివిక్రమ్ జోషి పాల్గొన్నారు.

## పోలీసుల స్పెషల్ డ్రైవ్... పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలు

రామకృష్ణాపూర్ అక్టోబర్ 19 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ సిబ్బందితో కలిసి ఆదివారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. జాతీయ రహదారిపై రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తూ ఇతర వాహనదారులు ప్రమాదాల బారిన పడేలా వాహనాలు నడుపుతున్న కొంతమంది ద్విచక్ర వాహనదారులను, వారి వాహనాలను, ఒక ఆటోను అలాగే సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై జి రాజశేఖర్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల చాలామంది చనిపోతున్నారని, ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు ఎన్నిసార్లు అవగాహన కల్పించిన రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారని, రోడ్డు నియమాలు పాటించకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



# ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి

**యువత ను క్రీడల వైపు నడిపించాలి**

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి**

**ఏజెన్సీ యువ సంచలనం**

**గొంగడి త్రిష, తెలంగాణ యువ కెరటం మహమ్మద్ సిరాజ్ లాగా భారతదేశానికి క్రీడా రంగంలో ప్రాతినిధ్యం వహించాలి**

**క్రీడలతోనే మానసిక ఉల్లాసం**

**స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి...**

**క్రీడా లక్ష్యాలను సాధించే విధంగా ప్రభుత్వమే యువతను తీర్చిదిద్దాలి..**

**ములుగు జిల్లా గంజాయి రహిత జిల్లా కావాలి**

**బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్**



వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో అక్టోబరు 19: మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు గ్రామాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి అని నిత్యం వార్తా ప్రసారాలలో చూస్తున్నాం ఈ నేపథ్యంలో గంజాయి మహమ్మారిని గ్రామాలనుంచి పారద్రోలాలని విదేశీ పాశ్చాత్యా సంస్కృతి మన గ్రామాలను పట్టిపీడిస్తున్నది. సనాతన ధర్మం, సత్యం వైపుగా యువతను నడిపించాలి.

మంగపేట మండలంలో అన్యాక్రాంతమైన భూములు ఎన్నో ఉన్నవి,వాటిని రెవెన్యూ అధికారులు వెలికి తీయాలి ఆ భూములను క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలి. హైదరాబాదులో ఒక ఆటో డ్రైవర్ కొడుకు మహమ్మద్ సిరాజ్ నేడు డి.ఎస్.పి గా క్రీడా కోట ద్వారా ఉద్యోగాన్ని సాధించాడు.

అదేవిధంగా అతని ఆదర్శంగా తీసుకొని గ్రామీణ యువత క్రీడలను నమ్ముకొని ఉద్యోగాలు సంపాదించే విధంగా యువత ఆలోచనను మత్తు నుండి మంచి భవిష్యత్తు, లక్ష్యం వైపు నడిపించే విధంగా ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు మెరుగుపడాలి. అన్ని మండల కేంద్రాల తో పాటు గ్రామ క్షేత్రస్థాయిలలో కూడా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు స్థానిక మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చొరవ తీసుకొని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి.

**పోలీసుల సేవలు ప్రశంసనీయం**

**( సే నో టు డ్రగ్స్ )**

జిల్లా ఎస్పీ శబరిస్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా యువతను ఎంతో ప్రభావితం చేసింది. మత్తు నుండి,మార్పు వైపు నడిపించింది. విజయవంతమైంది. కానీ ఈ మధ్యకాలంలో గంజాయి తరలింపు వార్తలను చూస్తున్న నేపథ్యంలో మళ్లీ సే నోటు డ్రగ్స్ క్యాంపియన్ కొనసాగిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. స్థానిక యువతను క్రీడల వైపు మళ్ళించి ఈ కార్యక్రమానికి సార్థకత తీసుకువచ్చే విధంగా పోలీసులు కూడా స్థానిక క్రీడాకారులతో చర్చించి వారికి అవసరమైన క్రీడా ప్రాంగణాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్ కోరారు.

అవసరమైతే యువతను సమీకరించి వారికి మత్తు పదార్థాల మీద అవగాహన పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో బిజెపి యువ నాయకత్వం ప్రభుత్వానికి పోలీసు అధికారులకు సహకరిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి అంశాన్ని కొందరు రాజకీయం చేస్తున్నారని అన్ని అంశాలను రాజకీయ కోణంలో చూడవద్దని కొందరు రాజకీయ నాయకులకు చెబుతున్నానని అన్నారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో బిజెపి యువ నాయకత్వం దేశవ్యాప్తంగా అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉన్నట్టు ఆయన అన్నారు. ప్రస్తుతం ములుగు జిల్లా ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుట్టలు గుట్టలుగా గంజాయి స్వాధీన పరచుకున్న వార్తలను నిత్యం గమనిస్తున్నట్టు ఇటువంటి సమాజానికి హాని కలిగించే చర్యలను తిప్పి కొట్టాలంటే క్రీడలే ప్రధాన ప్రత్యామ్నాయంగా యువతకు వివరించాలంటూ ఆయన అన్నారు.

మైనర్ యువకులు సైతం పలు రకాల వ్యసనాల బారిన పడుతూ ద్విచక్ర వాహనాలపై స్టంట్ లు చేస్తూ ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు సోషల్ మీడియాలో ఇబ్బడి ముప్పడిగా చూస్తున్నామని అని ఆయన అన్నారు. నేటి బాలలే రేపటి భారత దేశ భవిష్యత్తుగా చెప్పుకునే మన సనాతన దేశంలో మత్తుకు బానిసై యువత చిత్తవుతున్న ఈ క్రమంలో క్రీడల ద్వారానే బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలనే దృఢ సంకల్పంతో తాము పని చేస్తున్నామని, యువత క్రీడాకోటాలో ఉద్యోగాల సాధన వైపు అడుగులు వేయాలని, మీ యొక్క ప్రతిభ క్రీడారంగంలో చూపించి ఉన్నత శిఖరాలను అధిరోహించి ములుగు జిల్లాకు తెలంగాణకు ,మంచి పేరు తీసుకువచ్చి, తల్లిదండ్రులకు, గౌరవాన్ని పెంచాలని కోరుతూ బిజెపి పార్టీ యువ సైన్యంగా పిలుపునిస్తున్నామని ఎంబటి నవీన్ అన్నారు.



## ఏరియాలోని వికే కోల్ మైన్‌ను సందర్శించిన డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 19: ఆదివారం న డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు , కొత్తగూడెం ఏరియాలోని వికే కోల్ మైన్ ను సందర్శించారు. వారు వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు.

ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి డిస్పాచ్ వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం రమేష్, మేనేజర్ రామచంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్ ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.




## బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారు

**జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీలను కాంగ్రెస్ పార్టీ మభ్యపెడుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి దుయ్యబట్టారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీలో భారతీయ జనతా పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు బీసీ రిజర్వేషన్ పై ఏకగ్రీవంగా ఆమోదించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టే విధంగా బిజెపి పై, తమ పార్టీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. బీసీ ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ కుమార్ గౌడ్, ఆది శ్రీనివాస్ తో పాటు భారతీయ జనతా పార్టీ పై కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రకటిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీల కే ఎలాంటి గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి కొండా సురేఖ బీసీ కాదా అని ప్రశ్నించారు. మంత్రివర్గంలో 8 మంది బీసీలు ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారని అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న కపట ప్రేమ ను బీసీ వర్గాల వారు గమనించాలని అన్నారు. సమావేశంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా సెక్రెటరీ కర్నె హరీష్ ,పట్టణ ఉపాధ్యక్షుడు నరసయ్య, పట్టణ అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ సందర్శించిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్



నాగార్జునసాగర్ అక్టోబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి : అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం తిరుగు ప్రయాణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా శనివారం మధ్యాహ్నం హెలిప్యాడ్ ద్వారా సాగర్ బీసీ గురుకుల రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ ల్యాండింగ్ ప్రాంగణం కు చేరుకున్నారు వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్ లు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం మిచ్చి ఘన స్వాగతం పలికారు ఆ తర్వాత వీరు పోలీసుల గౌరవ వందనం స్వీకరించరు అనంతరం అక్కడి నుంచి నేరుగా స్థానిక లాంచి స్టేషన్ కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించరు అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు.ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ అతిథి గృహంలో బస చేశారు,వీరి రాక సందర్భంగా పట్టణంలో రెండు రోజులు పోలీసుల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు,తిరిగి ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు తిరిగి ఆంధ్రప్రదేశ్ కు హెలిప్యాడ్ ద్వారా బయలుదేరారు,రెండు రోజులు కుటుంబ సమేతంగా సాగర్ పర్యటన ముగించుకుని తిరిగి పయనమైన గవర్నర్ కు బిసి గురుకుల పాఠశాల ఆవరణలో హెలిప్యాడ్ వద్ద నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,వీడ్కోలు పలికారు,ఈ పర్యటనలో భాగంగా పలువురుపలువురు వీడ్కోలు పలికారు.

## జగద్గురు స్వామివారిని చూసేందుకు కిక్కిరిసిన వేములవాడ ప్రజలు

**వేములవాడలో శృంగేరి పీఠాధిపతికి ఘన స్వాగతంబీ రవాణా శాఖ మంత్రి ప్రభాకర్**

**నేడు ధర్మ విజయ యాత్రలో భాగంగా పర్యటనబీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారికి ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడలో ఘన స్వాగతం లభించింది. చెక్కపెల్లి బస్ స్టాప్ వద్ద ఆయనకు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. స్వామి వారికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ఆది శ్రీనివాస్ ఉన్నారు. వీరితో పాటు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ ఎం. హరిత, ఎస్పీ మహేష్ బి. గితే వంటి ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ?శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఈ స్వాగత కార్యక్రమం జరిగింది. వేములవాడ పట్టణంలో శృంగేరి పీఠాధిపతి పర్యటన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ?ఈ యాత్రలో భాగంగా శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. భక్తులతో వేములవాడ రద్దీగా మారింది.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 20 అక్టోబరు 2025




# ఎన్నో ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలను నిరాశ పరుస్తున్నది

**శారద అంగన్వాడి యూనియన్ రాష్ట్ర నేత**

**ఘనంగా అంగన్వాడి ద్వితీయ మహాసభలు**

మక్తల్ అక్టోబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: ఆదివారం రోజు మక్తల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా రెండవ మహాసభలు ఘనంగా ప్రారంభమైనాయి. మక్తల్ పట్టణ కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ఎ ఆర్ ఎం ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య వత్తగా హాజరైన రాష్ట్ర నాయకురాలు శారద ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు అనేక ఆన్లైన్ పనులు అప్పుజెప్తా ఉన్నాయని అయితే ఆన్లైన్లో పనులు చేసేందుకు మొబైల్ ఫోన్లు సహకరించడం లేదని, పాత ఫోన్లు పని చేయడం లేదని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం వలన అంగన్వాడి కేంద్రాల ఉనికికే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడీలకే అప్పచెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా మెస్స్ చార్జీలను పెంచాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోషణ అభియాన్, పోషన్ ట్రాక్ ,ఫేస్ క్యాప్చర్ ,బయోమెట్రిక్ విధానం వలన అంగన్వాడీలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ మ మహాసభలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్, జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు ప్రసంగించారు . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజు ఈ మధ్యకాలంలో మరణించిన అంగన్వాడీ టీచర్లకు వెలుపలకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా మహాసభ నిమిషం పాటు లేచి మౌనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జోషి ప్రసంగించారు . ఈ సభలకు అధ్యక్షత యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీమతి శశికళ అధ్యక్షత వహించగా, ఈ మహాసభకు శ్రీమతి మంజుల, శ్రీమతి భారతి ,అధ్యక్షత వర్గంగా వ్యవహరించారు. ఈ మహాసభలలో యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల నాయకులు నాగజ్యోతి, కవిత, భారతి , విజయలక్ష్మి, చంద్రకళ, రాధిక రామ్లింగమ్మ తదితరులతో పాటు మక్తల్ మద్దూర్ నానిపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## ఆ ఒక్కడినీ వదలని మృత్యువు!



ఇనుగుర్తి: ముగ్గురి పిల్లలతో కళకళలాడాల్సిన ఆ కుటుంబాన్ని మృత్యువు వెంటాడింది. ఇద్దరు శిశువుల్ని పూర్తిగా కళ్లు తెరవక ముందే కాటేయగా, బతికిన ఒక్కడ్ని అల్లారు ముద్దుగా పెంచుకుంటుంటే ఓర్వలేని మృత్యువు గుంత రూపంలో కబళించింది. వివరాల్లోకి వెళితే.. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన ఉడుత సురేష్, హేమలత దంపతులకు మొదటి కాన్పులో కూతురు జన్మించగా వెంటనే మృతి చెందింది. రెండో కాన్పులో సాత్విక్ జన్మించాడు. మూడో కాన్పులో మగశిశువు పుట్టిన నెల రోజులకే మరణించాడు. దీంతో సాత్విక్‌ను తల్లితండ్రులు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. సాత్విక్ (7) ఇనుగుర్తిలో ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. పాఠశాలకు మూడు రోజులు సెలవులు రావడంతో పిల్లలతో ఆడుకుంటూ ఇంటివద్దనే ఉంటున్నాడు. తల్లిదండ్రులు ఆదివారం కూలీ పనులకు వెళ్లడంతో తన బాబాయి కుమారులతో కలిసి ఇంటివద్ద బొమ్మలతో ఆడుకుంటున్నాడు. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి పక్కన ఖాళీ



ప్రదేశంలో ఆడుకోవడానికి వెళ్లిన సాత్విక్ ప్రమాదవశాత్తు జారి నీటిగుంతలో పడిపోయాడు. నీటిలో మునిగిపోతున్న బాలుడిని చూసిన చిన్నారులు పరుగున ఇంటికి వచ్చి బాలుడి తాతకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటన స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే నీటిలో మునిగి ఉన్నాడు. వెంటనే బయటకు తీసి చూడగా సాత్విక్ మృతి చెంది కనిపించాడు. అల్లారు ముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కుమారుడు సాత్విక్ అప్పటి వరకు తమ ముందు ఆడుకొని విగత జీవిగా మారడంతో అతని తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల బోరున విలపించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ధాన్యం విక్రయించిన 4 రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ**

**సింగిల్ విండో ఆధ్వర్యంలో 8 గ్రామాల్లో కొనుగోలు సెంటర్ల ప్రారంభం**

చిగురుమామిడి, అక్టోబర్ 19 (వాయిస్ టుడే): ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరిలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. 17 శాతం తేమ ఉండలని, ధాన్యం తూకం వేసిన 4 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. ఏ రకం ధాన్యానికి 2389 అని, సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయలను ప్రభుత్వం మద్దతు ధరగా చెల్లిస్తుందన్నారు. రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని తొందరపడి దళారులకు విక్రయించిన నష్టపోవద్దని వారు పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి వరి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎవరు అధర్యపడవద్దని చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని చెప్పారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని సుందరగిరి, బొమ్మనపల్లి, గునుకులపల్లి, చిన్న ముల్కనూర్, నవాబుపేట, రామంచ, రేకొండ, సీతారాంపూర్ సెంటర్ లను ప్రారంభించినట్లు చైర్మన్ రమణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు బండి లక్ష్మి, మాచమల్ల లచ్చవ్వ, కూతురు రవీందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, అందె స్వామి, పేరాల లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, మహమ్మద్ కుదుపుద్దీన్, ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, అందే సురేష్, బి ఆర్ ఎస్ నాయకులు రామోజు కృష్ణమాచారి, తాళ్లపల్లి కిరణ్ కుమార్, ఏఈవోలు, జీపీవోలు, సింగిల్ విండో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నా అంటే చాలు.. నేనున్నానంటూ భుజం తట్టి ప్రోత్సాహిస్తాడు



వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా చంద్రంపేట చెందిన పారా త్రో బాల్ ప్లేయర్ మిట్టపల్లి అర్చన, స్వతహా గా ఎదిగి ఖేలో ఇండియా, నేషనల్ లెవెల్ పారా త్రోబాల్ స్థాయిలో సత్తా చాటి ఇప్పుడు ఇండియా తరపున తెలంగాణ నుంచి శ్రీలంకలో పారా త్రోబాల్ ఆడడానికి అర్హత సాధించారు. పేద కుటుంబానికి చెందిన అర్చనకు చిన్నతనం నుంచే క్రీడలంటే ఆసక్తి. అద్దె ఇంట్లో ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ తనకు ఇష్టమైన ఆటలో గెలుపే లక్ష్యంగా కృషిచేస్తున్నారు.

ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడం సోషల్ మీడియా ద్వారా తెల్సుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. నేనున్నానంటూ భరోసా ఇచ్చి, ఆమెకు ఆటకు సంబంధించిన క్రీడా పరికరాలు, ఆర్థిక సహాయం చేసి మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నాడు. అని వారు అన్నారు. నాకు అన్ని విధాల సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ం

## అక్రమ ఇసుక తరలింపు టాక్టర్ పట్టివేత



రామకృష్ణాపూర్ అక్టోబర్ 19 (వాయిస్ టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్ ను పట్టుకున్నట్లు రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ తెలిపారు. బొక్కలగుట్ట వద్ద గల రాళ్లవాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో టాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



## మండల పంచాయతీ అధికారిగా ఎంపికైన పవన్‌కు ఘన సన్మానం

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-19 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణ కేంద్రం స్వప్న కాలానికి చెందిన పిట్టల పద్మ సాగర్ దంపతుల కుమారుడు పవన్ కుమార్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో మూడు వందల ఇరవై ఏడవ ర్యాంకు సాధించాడు. ఆదివారం హైదరాబాదు శిల్పారామం లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మండల పంచాయతీ అధికారిగా నియామక పత్రం అందుకున్నారు. గత ఆరు నెలల క్రితం ప్రభుత్వ విడుదల చేసిన గ్రూప్ 4 పరీక్షలలో ఎంపికై పెద్దపల్లి కమర్షియల్ టాక్స్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న పవన్ ఎంపిక పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ పవన్ ను మహిళలు మిఠాయిలు పంచుకొని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, కాలనీ మహిళలు రాజేశ్వరి,రమాదేవి ,శ్వేత, శారద,మౌనిక, మేఘమాల, రాధా మనిషా, రమ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ విద్యార్థి మృతి

**వైద్యం వికటించి మృతి చెందాడని మృతదేహంతో ఆందోళన**



చింతకాని: చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి ఉద్వి జస్వంత్(17) ఆదివారం మృతి చెందాడు. కొదుమూరు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు చేసిన వైద్యం వికటించి విద్యార్థి మృతిచెందినట్లు కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. వందనం గ్రామానికి చెందిన జస్వంత్ ఖమ్మంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. జ్వరం రావడంతో ఆదివారం అతడిని ఇంటికి తీసుకొచ్చినట్లు బంధువులు పేర్కొన్నారు. జ్వరం తగ్గకపోవటంతో సాయంత్రం సమయంలో కొదుమూరులోని ఓ ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. అతను జస్వంత్‌కు ఒక ఇంజక్షన్ చేశారు. అనంతరం కొద్దిసేపటికే వాంతులు చేసుకోవడంతో పాటు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే అతడిని బంధువులు కారులో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ఆర్ఎంపీ చేసిన ఇంజక్షన్ వికటించి జస్వంత్ మృతిచెందినట్లు కుటుంబీకులు, బంధువులు ఆరోపిస్తూ మృతదేహాన్ని ఆర్ఎంపీ ఇంటి ఎదుట ఉంచి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఎస్సై వీరేందర్, ఏఎస్సై లక్షణ్ ఆందోళనకారుతో చర్చించారు. విద్యార్థి మృతికి కారకున్ని కఠినంగా శిక్షించాలని బంధువుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎంపీ పరారీలో ఉన్నట్లు సమాచారం. మదనాచారి, మాలిని దంపతులకు ఇద్దరు కుమారులు కాగా.. పెద్దవాడు జస్వంత్.

